

**వివాహం అయిన తరువాత** పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఏ దంపతులైనా కోరుకుంటారు. అబ్బాయి కావాలని కొందరు, అమ్మాయే కావాలని మరికొందరు ఆశపడుతుంటారు. ఈ పరిస్థితుల్లో వివాహమై ఏండ్లు గడుస్తున్నా దంపతులకు సంతానం కలుగక పోతే ఇక వారి మానసిక వేధన మాటల్లోచెప్పలేనిది. పిల్లలు లేరన్న తీరని ఆవేదనతో నిస్సత్తువతో జీవితాంతం సంతానం లేదన్న బాధను దిగమింగుతూ కుంగిపోతూ ఉంటారు. సమాజంలో వారు చెప్పలేనంత అవమానంగా ఫీలవుతూ ఉంటారు. సరిగ్గా ఇలాంటి సంతానం లేని దంపతుల కలలు నెరవేర్చేందుకే సరిగ్గా 23ఏండ్ల కిందట( 26 ఫిబ్రవరి 2000వ సంవత్సరంలో) ఖమ్మం గుమ్మంలో అత్యాధునిక సంతాన సాఫల్య కేంద్రంగా ప్రారంభించుకుంది రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్. సంస్థ ప్రారంభించిన నాటినుండి డా. మువ్వ లక్ష్మీ రాజేశ్వరి నేతృత్వంలో కృత్రిమ గర్భధారణ పద్దతుల ద్వారా సంతానం లేని దంపతుల కలల పంటగా విరాజిల్లుతోంది. దక్షిణ భారతదేశంలోనే అగ్రశ్రేణి ప్రమాణాలతో తులతూగుతూ అత్యుత్తమ సక్సెస్ రేట్‌తో తిరుగులేని ప్రస్థానాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తోంది. మరికొద్ది రోజుల్లో మరో నూతన వసంతంలోకి అడుగుపెడుతున్న రోహిత్ సంతాన సాఫల్య కేంద్రం జైత్రయాత్రపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

(వనం నాగయ్య- కెరటం న్యూస్) :

## సంతాన సాఫల్యతలో తిరుగులేని ప్రస్థానం

# రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్..

## దక్షిణ భారతదేశంలో అగ్రశ్రేణి హాస్పిటల్

### డా.మువ్వ లక్ష్మీ రాజేశ్వరి ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలకు పైగా అత్యున్నత సేవలు

- సంతానం లేని దంపతుల కలల పంట
- అత్యాధునిక వైద్య పరికరాలతో విరాజిల్లుతున్న ఏకైక హాస్పిటల్
- మరికొద్ది రోజుల్లో మరో వసంతంలోకి అడుగిడుతున్న వైద్యశాల



**దక్షిణ భారతదేశంలో అగ్రశ్రేణి సంతాన సాఫల్య కేంద్రం..**

సరిగ్గా 23ఏండ్ల కిందట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగో సెంటర్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి సారిగా పురుడుపోసుకుంది రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్. అప్పటినుండి వేలాది మందికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాలనుండి సంతానం లేని దంపతులు ఇక్కడి సంతాన సాఫల్య కేంద్రంలో తమ కలలు నెరవేర్చుకుంటున్నారు. వేల కోట్ల ఆస్తి ఉన్నా సంతానం లేమి బాధను తీర్చలేని ఆవేదన. అందుకే చాలా మంది రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను

















ఎంచుకుంటు న్నారు. టైమ్ ల్యాప్స్, ఐయూఐ, ఐవీఎఫ్, ఐసీఎస్ఐ, ఐఎంఎస్ఐ, పోలోస్కోపీ, స్పిండిల్ ఇమాజినరీ సిస్టమ్, పీజీడీ, పీజీఎస్, అస్టెంట్ లేజర్ హ్యాచెరీ సిస్టమ్, లాప్రో, హిస్టెరో స్కోపీ తదితర హై అడ్వాన్స్‌డ్ వైద్య పరికరాలున్న ఏకైక హాస్పిటల్‌గా విరాజిల్లుతోందని డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి తెలిపారు. ఆధునిక పద్ధతుల్లో సంతానం లేనివారికి ఇక్కడ చక్కని పరిష్కారం లభిస్తోందని అంటున్నారు. దక్షిణ భారతదేశంలో మరెక్కడా లేని ఆధునిక పరికరాలు, రెండు దశాబ్దాలుగా నిర్విరామంగా అందిస్తున్న వైద్య సేవలు, అన్నింటికన్నా ముందు రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన అనుభవం వెరసి డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి తన హస్తవాసితో వేలాది మందికి మాతృత్వపు మాధుర్యం పంచుతున్నారు. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి సారిగా 'టైమ్ ల్యాప్స్..' ద్వారా (5వ రోజున పిండాలను గర్భ సంచిలో ప్రవేశ పెట్టడం) 70శాతం సక్సెస్ రేటు సాధిస్తున్న ఏకైక సంతాన సాఫల్య కేంద్రం రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ మాత్రమేనని డా.లక్ష్మీ రాజేశ్వరి తెలిపారు.

**ఇంతకూ ఎవరీ డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి..**

రెండు దశాబ్దాలుగా ఖమ్మంలో సేవలు అందిస్తున్న డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరిది ప్రస్తుతం ఏపీలోని కాకినాడ ప్రాంతానికి చెందిన వారు. కుటుంబం మొత్తం డాక్టర్లే కావడం గమనార్హం. డా.లక్ష్మీ రాజేశ్వరి తల్లిదండ్రులు సరోజిని, రాజగోపాలరావు. రహదారులు భవనాల శాఖలో సీనియర్ ఇంజనీర్‌గా పనిచేసి రిటైర్ అయిన రాజగోపాలరావు దంపతుల రెండో కూతురే డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌ను పూర్తిచేసి పీజీ వైద్యవిద్యను కర్ణాటకలో పూర్తిచేశారు. అనంతరం తొలుత గైనకాలజిస్టుగా ఖమ్మంలో సేవలు అందించిన తరువాత సంతాన సాఫల్య కేంద్రం నిర్వహణపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి దేశంలో మంచి పేరున్న బొంబాయి నగరానికి చెందిన డా. హృషికేశ్ దగ్గర ప్రత్యేక శిక్షణ పొందారు. ఆ తరువాత 2000 సంవత్సరం ఫిబ్రవరి 26న రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను

పిల్లలను కనొచ్చని సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు అనేది ఉమ్మడి ఏపీలో వైజాగ్, విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలకే పరిమితమైన సంతాన సాఫల్యకేంద్రాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తొలిసారిగా పరిచయం చేశారు. డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి భర్త డా. చందుబాబు అనస్తీషియా వైద్యులుగా సేవలు అందిస్తున్నారు. డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి, డా.చందుబాబు దంపతుల కుమారుడు డా.ముప్వ రోహిత్, ఆయన సతీమణి డా. ముప్వ శృతి కూడా వైద్య రంగంలో విశేషంగా రాణిస్తున్నారు. ఖమ్మంలోని ప్రఖ్యాతిగాంచిన బిలీఫ్ హాస్పిటల్‌లో డా.శృతి అత్యాధునిక హంగులతో సంతాన సాఫల్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.

## శ్రమించే తత్వం లేకపోవడంతోనే సంతాన లేమికి ప్రధాన కారణం..: డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి

### (రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వైద్యనిపుణులు)

ఒకప్పుడు ఇంతగా యాంత్రీకరణ అందుబాటులో లేనప్పుడు మహిళలు, పురుషులు రోజంతా కష్టపడి పనిచేసేవారు. ఉదాహరణకు బియ్యం కోసం వడ్డు దంచే దగ్గర నుండి ప్రతీదీ కూడా శారీరక శ్రమతో ముడిపడి ఉండేవి. కానీ మారిన కాలానుగుణంగా మనిషి సుఖవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలోనే అంతా రెడీ మేడ్ అయిపోయిందని డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి తెలిపారు. మనిషి శారీరక శ్రమ లేకుండా జీవించడమే కాకుండా ఆహారపు అలవాట్లలో పూర్తిగా మార్పులు వచ్చాయి. అన్నీ హెూటల్ నుండి తెప్పించుకుని కాలు కదలకుండా ఇంట్లోనే ఒక్క చిన్న మెసేజ్ ద్వారా అనుకున్న భోజనాన్ని ఇంటికే తెప్పించుకునే రోజులు వచ్చాయి. దీంతో పాటు గతంలో 21 ఏండ్లకే వివాహాలు జరిగేవి. కానీ నేటి రోజుల్లో 30నుండి 40 సంవత్సరాల వయసొచ్చినా వివాహాలు కావడం లేదు. సాధారణంగా మానవుని శరీర ధర్మంలో భాగంగా 21సంవత్సరాలకు పిల్లలు పుట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది. కానీ దానికి భిన్నంగా వయసు మళ్లిన తరువాత 30ఏండ్లకు పైగా వయసొచ్చిన తరువాత వివాహాలు చేసుకుంటుండటంతో దాదాపుగా పిల్లల కలగడం లేదు. దీనికి తోడు ప్రస్తుత బిజీ యుగంలో మనిషి ఒక గంట కూడా ఖాళీగా ఉండలేక పోతున్నాడు. ప్రతీ క్షణం తమ ఉద్యోగ విధుల్లో, పనుల్లో చాలా బిజీగా ఉంటూ కనీసం ఒక గంట కూడా వ్యాయామం చెయ్యలేకపోతున్నారు. నిత్యం టార్గెట్లు, మానసిక ఒత్తిళ్లు, మద్యం, మాంసాలకు అలవాటు పడటం, జంకు ఫుడ్ తినడం, స్వచ్ఛమైన కూరగాయలు, ఇంటి భోజనం చెయ్యకపోవడం, మంచి నీరు ఎక్కువగా తాగకపోవడం ఇవన్నీ కూడా మానవుని శరీర ధర్మాలను గతి తప్పేలా చేశాయి. అందుకే వివాహం చేసుకున్న తరువాత చాలా మందిలో సంతాన లేమికి కారణమౌతోంది. అందుకే ప్రతీ ఒక్కరూ సాధ్యమైనంత మేరకు వ్యాయామం తప్పకుండా చెయ్యాలి. ఆరోగ్యాన్ని కాపాడుకుని సంతాన లేమికి చెక్‌పెట్టుకోవాలి. అప్పుడే ఇల్లు బృందావంలా వెలుగొందుతుందని డా.ముప్వ లక్ష్మీ రాజేశ్వరి తెలిపారు. మరికొద్ది రోజుల్లో మరో నూతన వసంతంలోకి అడుగుపెడుతున్నామని డా.లక్ష్మీ రాజేశ్వరి సగర్వంగా తెలిపారు.